# చెరువులను ఆక్రమించిన కబ్జాదారులపై కఠిన చర్యలు :పల్లా





**గాజువాక :పెన్ పవర్ మార్చి 15** పట్టణ ప్రాంతాలలో చెరువులను సంరక్షించడం వలన నీటిమట్టాల విలువలు పెరిగి, వేసవిలో భూగర్భ జలాలు మెరుగుపడతాయని , నగర ప్రాంతాల్లో ఉన్న చెరువులను ఆక్రమించిన కబ్జాదారులపై అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశించారు . గాజువాక నియోజకవర్గం, జీవీఎంసీ 79, 88వ వార్డ్ పరిధి లో కాపు జగ్గరాజుపేట గ్రామాలలో ఉన్న అయ్యప్ప , బొడ్డయ్య చెరువులను, అగనంపూడి గల్లావానిపాలెం చెరువులను, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు పరిశీలించి, వాటి అభివృద్ధికి త్వరలోనే ప్రణాళికలు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహిస్తామని అన్నారు, గ్రామస్తులు ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించారు , నగరం ఉన్న చెరువులను కబ్జాలకు గురి కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, కబ్జాదారులను అధికారులు చట్టపరంగా శిక్షించాలని, నగర ప్రాంతాల్లో ఉన్న చెరువులను సంరక్షించుకోవడం వలన భూమిలో ఉన్న నీటి మట్టాలు స్థాయి పెరుగుతాయని, వేసవిలో భూగర్భ జలాలు నిండుగా ఉండడానికి చెరువులు ఎంతో సహకరిస్తాయని పల్లా అన్నారు . నాయకులు మాడిసా కనకరాజు, సంద్రాన సోమరాజు, మాడిసా హేము, గల్లా రుద్ర, కోసి రెడ్డి రమణ, కర్రి దేముడు, గల్లా కనకరాజు, దాసరి కనకరాజు , గొంతిన సత్యనారాయణ, గల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముగింపు






**గాజువాక: పెన్ పవర్ ,మార్చి 15** జీవీఎంసీ 65వ వార్డు బానోజీ తోట వంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ నేతృత్వంలో యతపాలెం గ్రామ వాస్తవ్యులు శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం సందర్భంగా సారీ సమర్పించారు. బ్రహ్మోత్సవాలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సాదు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడితు ఉత్తర ఆంధ్రలో ఉత్తర ముఖముగా వెలసిన గరుడాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయం ఇది రెండవది ఉత్తర ద్వారములో స్వయంభుగా వెలసిన ఆలయం భక్తులు కోరిన కోరికలు తీర్చే స్వామి వెంకటేశ్వర స్వామి. స్వామివారికి ఏడు వారాలు ముడుపులు కట్టి ఎనిమిదవ వారం మొక్కు తీర్చుకున్న వారికి స్వామివారి కరుణ కటాక్షాలు వారిపై ఉంటాయని భక్తులు ప్రగాఢ నమ్మకం. కళ్యాణ ఘట్టం బాలాజీ భాస్కర్ భట్టాచార్యులు శ్రీరంగం వారిచే అత్యంత వైభవం గా నిర్వహించారు . జీవన్ జ్యోతి ఆలయ సేవకులు భక్తులు కార్యక్రమం పాల్గొన్నారు.

## పూసపాటిరేగలో లావణ్య రజస్వల వేడుకలు

**చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ**



**బిమిలి, పెన్ పవర్, మార్చి 15 :**నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండ లం పూసపాటిరేగలోని కొత్త పోస్టాఫీస్ సమీపం లోని బూడివీధికి చెందిన పతివాడ హరిబాబు, సంతోషి దంపతుల కుమార్తె చి.వి. లావణ్య రజస్వల కార్యక్రమం ఆదివారం వారి స్వగృ హంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైఎస్సా ర్సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వ యకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను అల్లుడు, నెల్లిమర్ల నియోజకవర్గం వైఎస్సార్ సీపీ యువ జన విభాగం అధ్యక్షుడు ప్రదీప్ నాయుడు, ఆ యన కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురా లు సిరమ్మ హాజరయ్యారు. వారు లావణ్యకు ఆశీ ర్వాదాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, బం ధుమిత్రులు పాల్గొని కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

## కళింగవైశ్య సంఘం ఆధ్వర్యంలో 15వ స్వచ్ఛంద రక్తదాన శిబిరం





### 105 మంది రక్తదాతల పాల్గొనిక సామాజిక సేవలో సంఘం ముందంజ

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చి 15 :** విశాఖ పశ్చిమ, గోపాలపట్నం ప్రాంతంలో కళింగవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛంద సమాజసేవ కార్యక్రమాలలో భాగంగా 15వ సారి స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కొత్తపాలెం, సంతోష్ నగర్‌లోని కళింగవైశ్య సంక్షేమ భవనంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గణబాబు తనయుడు మౌర్య సింహ, 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, 89వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి విజయ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే కళింగవైశ్య ప్రతినిధులు కోరాడ శ్రీను, కోరాడ రామకృష్ణ, తాళాసు సాయి మోహన్, రాష్ట్ర వైశ్య మీడియా ప్రతినిధులు గణేష్, రామరాజు పాల్గొని రక్తదాతలను అభినందించారు. ఈ సందర్భంగా మొత్తం 105 మంది స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొని రక్తదానం చేయడం విశేషం. సమాజానికి అవసరమైన సమయంలో రక్తం అందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అతిథులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని గోపాలపట్నం కళింగవైశ్య సంఘం అధ్యక్షులు గెంబలి మధుసూదనరావు, కార్యదర్శి సింహాద్రి శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణలో జగదీష్, యూత్ కార్యదర్శి కనకరాజు, కోశాధికారి మిన్నారావు, సీనియర్ ఉపాధ్యక్షులు గణేష్, రాధ, కార్యవర్గ సభ్యులు వాసు, సుధాకర్, ప్రసాద్, శ్రీనివాసరావు, రామారావు, నందిని తదితరులు సేవలందించారు. సమాజ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించడం సంఘం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు.

## జీడి మామిడి తోటల్లో ప్రకృతి వ్యవసాయ విధానం.

### జీడి మామిడి తోటల్లో ప్రక్రుతి వ్యవసాయ విధానంలో విత్తన గుళికలు





**గుమ్మలక్ష్మిపురం మార్చి 15.పెన్ పవర్.**మండలంలో దుడ్డుఖలు పంచాయతీ పరిధిలో గల కొత్తవలస ఆర్.ఎస్.కె గ్రామంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి సూచనల మేరకు దుడ్డుఖళ్ళు శాఖ కొత్తవలస గ్రామంలలో ఎఫ్.ఎం.టి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.ప్రకృతి వ్యవసాయ ఎస్2ఎస్.డబ్ల్యు అయిన కొండగోర్రి గణపతి రైతు జీడి మామిడి తోట,వరి క్షేత్రాలలో పొలంలో ఒక్క ఎకరా విస్తరణానికి ప్రకృతి వ్యవసాయ విధానంలో కంది మరియు 6 రకాల విత్తనాలను విత్తన గుళికలు గా తయారీ చేసి,లైన్ పద్ధతి లో విత్తటం జరిగిందని,ఈ విత్తన బంతులు తయారీలో ముందుగా విత్తనాలను బీజామృతంతో శుద్ధిచేసి ఆరబెట్టిన ఆ విత్తనాలకు పై పొరగా బంకమట్టి ఘనజీవామృతం మరియు పొయ్యి బూడిదలను ఉండటం వల్ల,విత్తనం పగిలిపోకుండా,జీవంతో ఉంటుంది,భూమిలో వేసిన విత్తనం 6 నెలల వరకు నిల్వ ఉంటుందన్నారు.తయారుచేసిన విత్తనాలు వాతావరణపు వేడి తట్టుకుని,ఎటువంటి పురుగు,తెగుళ్ల మరియు కీటకాల నుంచి కాపాడుకోవచ్చు,కొద్దిపాటి వర్షానికి ఇవి మొలకలు వచ్చి,కనీసం నెల రోజుల వరకు ఇవి నీటి ఎద్దడిని తట్టుకోగలవు,అన్నారు.ఈ సంవత్సరం ఎల్ నినో వల్ల వర్షాలు లేటుగా పడతాయని,ముందుగా రైతులందరూ ఈ పద్ధతిలో విత్తన గుళికలు వేసుకోవటం వల్ల,మధ్యలో పడే తక్కువ వర్షపతానికి మొలుస్తాయని,తద్వారా జీడిమామిడి తోటల్లో తిగజాతి,కంది మరియు పప్పు,జాతి విత్తనాలను ఈ విత్తన బంతులాగా వేసుకోవటం వల్ల ఈ ఖరీఫ్ నుంచి జీడి మామిడి తోటల్లో మంచి ఆదాయం,తోటలకు మంచి సత్తువ వస్తుందని మన మండలంలో అన్ని ఆర్.ఎస్.కె మరియు గ్రామ సంఘాల్లో చేపిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.వై గణేష్,మరియు ఐ.సి.ఆర్.పి లు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం వీఎంఆర్‌డీఏలో ప్రజా దర్బార్

**సమస్యలు స్వయంగా వింటారు చైర్మన్ ప్రణవ్ గోపాల్**

**విశాఖ దక్షిణం , పెన్ పవర్, ఫిబ్రవరి 15 :**విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "ప్రజా దర్బా ర్" కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొని ప్రజల వినతులు స్వీకరిస్తానని వీఎంఆర్‌డీఏ చైర్మన్ శ్రీ ఎంవి ప్రణవ్ గోపాల్ తెలిపారు.ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుద ల చేశారు. సోమవారం (ఫిబ్రవరి 16) ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.వీఎంఆర్‌డీఏ పరిధికి సంబంధిం చిన అన్ని రకాల సమస్యలపై ప్రజల నుండి వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. అధికారులు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమస్యలను వేగంగా పరిష్కరించేం దుకు కృషి చేస్తారని కూడా ఆయన పేర్కొన్నారు.



## ప్రత్యేక డీఎస్సీ అమలు చేయాలి.

- జీవో నెంబర్ 3 కి ప్రత్యమ్యాయం,గిరిజనకు ప్రత్యేక డి.ఎస్.సి విడుదల చేయాలి.
- యుటీఎఫ్,గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సదస్సు.



**గుమ్మలక్ష్మీపురం మార్చి 15 పెన్ పవర్.**గిరిజనులకు గుండెకాయ జీఓ నెంబర్ 3 కి ప్రత్యామ్నయం తేవాలని,మెగా డీఎస్సీలో గిరిజనుల కోసం ప్రత్యేక డీఎస్సీ విడుదలచేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కురుపాం మండలం కొండలేవిడి గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం మన్యం జిల్లా అధ్యక్షులు మండంగి రమణ అధ్యక్షన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన సంఘ నాయకులు మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు జీవో నెంబర్ 3కి ప్రత్యమ్యమం తీసుకువస్తామని,మెగా డీఎస్సీలో ప్రత్యేక డీఎస్సీని మినహాయించి గిరిజన అభ్యర్థులకు,గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చింది,కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా,ఇప్పటివరకు ప్రత్యామ్నాయం గాని,ప్రత్యేక డీఎస్సీ ఊసు గాని ప్రస్తావన లేదని,గిరిజన యువత కు ప్రత్యేక డిఎస్సీ లేకపోవడం వల్ల పట్టణాలకు ఉపాధి కోసం వెళ్లి అనేక అవస్థలు పడుతున్నారని,ఇప్పటికే దీనివల్ల అనేకమంది గిరిజన యువత నష్టపోయారని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏదైతే ప్రజల సాక్షిగా ఎన్నికల సమయంలో జీవో నెంబర్ 3కి ప్రత్యమ్నాయం తీసుకువస్తామని హామీ ఇచ్చారో తక్షణమే అమలు చేయాలి లేని పక్షంలో భవిష్యత్తులో ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో వక్తలు ఆదివాసి గిరిజన ముగ్గ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.అశోక్,యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి.మురళీమోహన్, యుటిఎఫ్.టి రమేష్, ఆదివాసీ గిరిజన సంఘం ఎం తిరుపతిరావు,ఎస్.ఎఫ్.ఐ బి అనిల్,గొత్తిలి సర్పంచ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు గిరిజన యువత,పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## పదవ తరగతి పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు.


**ఎంఈఓ ప్రసాద్.**



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 15.** చింతపల్లి మండలంలో పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసామని ఎంఈఓ బీబీవీ ప్రసాద్ తెలిపారు. ఆదివారం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల రెగ్యులర్, సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో సెయింట్ ఆన్స్, జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల పాలూరు 1,2, అలాగే బాలికల పాఠశాలలో పరీక్షలు జరుగుతున్నాయి అన్నారు. నాలుగు సార్వత్రిక విద్యాపీఠం, 5 రెగ్యులర్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 9 కేంద్రాల్లో రెగ్యులర్ విద్యార్థులు 867 మంది కాగా సార్వత్రిక విద్యాపీఠం విద్యార్థులు 438 మంది పరీక్షలు రాస్తారన్నారు. ఈ ఏడాది జీకే వీధి మండలం రింతాడ ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు చింతపల్లిలో పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు పూర్తి వసతులు కల్పించడం జరిగిందని మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్, పరీక్ష రాసే గదుల్లో పూర్తిస్థాయి లైటింగ్, ఫ్యాన్లు, అత్యవసర సమయంలో ప్రాథమిక చికిత్స కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . చూచి రాతను నియంత్రించేందుకు సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను విద్యాశాఖ నియమించింది అన్నారు. చూచిరాతలకు అవకాశం లేకుండా పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందుగా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 బోడం నాయుడు పాల్గొన్నారు.

# ప్లానింగ్ సెక్రెటరీ హర్షశ్రీ చిలక్కొట్టులు!





- సచివాలయం 497 పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు!
- జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి!
- మౌనం వహిస్తున్న ఏసిపి, టిపిఓ అధికారులు!

**పెందుర్తి, పెన్ పవర్, మార్చి 15 :**గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పరిధిలోని పెందుర్తి జోన్‌లో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సచివాలయం 497 పరిధిలో టౌన్ ప్లానింగ్ నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి అదనపు అంతస్తులు నిర్మించబడుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలకు సంబంధించి ప్లానింగ్ సెక్రెటరీ హర్షశ్రీ సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం, టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండానే అనేక భవనాలు నిర్మించబడుతున్నాయి. కొంతమంది బిల్డింగ్ యజమానులు జీవీఎంసీ ఆన్లైన్ ద్వారా ఒక విధంగా అనుమతులు తీసుకుని, వాస్తవానికి మరొక విధంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణాల ద్వారా జీవీఎంసీకి రావాల్సిన లక్షల రూపాయల ఆదాయం నష్టపోతున్నట్లు తెలుస్తోంది.

ఇలాంటి అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించినప్పుడు సంబంధిత అధికారులు బాధ్యత నుంచి తప్పించుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ప్లానింగ్ సెక్రెటరీ తన పరిధిలో జరుగుతున్న నిర్మాణాలపై తనకు సంబంధం లేదని చెప్పి తప్పించుకుంటున్నట్లు సమాచారం. అయితే అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు నిర్మించేందుకు సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు మాత్రం స్థానికుల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల సచివాలయం పరిధిలోని ఒక భవనంలో ఎలాంటి సెట్‌బ్యాక్‌లు లేకుండా అదనపు అంతస్తు నిర్మించారని స్థానికులు చెబుతున్నారు. దీనిపై ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పైగా భవన యజమానికి వత్తాసు పలికారని ఆరోపిస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ భవన నిర్మాణం కొనసాగేందుకు సహకరించారని కూడా స్థానికులు చెబుతున్నారు. అదే విధంగా ఈ ప్రాంతంలో మరికొన్ని భవనాలకు కూడా జీవీఎంసీ ప్లానింగ్ అనుమతులు లేకుండానే అదనపు అంతస్తులు నిర్మించేందుకు బిల్డింగ్ యజమానులతో భారీ ముడుపులు తీసుకుని ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగానే అక్రమ నిర్మాణాలు వేగంగా పెరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. పెందుర్తి జోన్‌లో అక్రమ కట్టడాలు కొత్త విషయం కాదని స్థానికులు చెబుతున్నారు. ఎటు చూసినా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అయితే ఈ అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన జీవీఎంసీ అధికారులు మౌనం వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అనధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన ఏసీపీ రామలింగేశ్వర్ రెడ్డి, టిపిఓ గోపన్న కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం కలెక్షన్లకే పరిమితం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందించకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. అక్రమ కట్టడాల నుంచి లంచాలు తీసుకోవడంలో కింద స్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి అధికారుల వరకు కొందరు ముందంజలో ఉన్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ చర్యల వల్ల జీవీఎంసీకి భారీగా ఆదాయ నష్టం జరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్లానింగ్ అనుమతులు లేకుండా నిర్మించిన అదనపు అంతస్తులపై కూల్చివేత చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ప్లానింగ్ సెక్రెటరీ హర్షశ్రీ స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ఏదైనా భవనంపై సమస్య వచ్చినప్పుడు బాధ్యతను ఇతరులపై నెట్టేసి తప్పించుకోవడం కూడా జరుగుతోందని సిబ్బంది వర్గాల్లో చర్చ జరుగుతోంది. కమిషనర్, చీఫ్ సిటీ ప్లానర్, ఏసీపీ, టిపిఓలు కూడా ఈ అంశంలో కఠిన చర్యలు తీసుకోకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో జీవీఎంసీ కమిషనర్, చీఫ్ సిటీ ప్లానర్, డిప్యూటీ సిటీ ప్లానర్ తక్షణమే దృష్టి సారించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అదనపు అంతస్తులను వెంటనే నిలిపివేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## మధురవాడలో అభివృద్ధి వేగం

### 7, 8 వార్డుల్లో రూ.18 కోట్ల పనులకు శ్రీకారం





**బిమిలి, పెన్ పవర్, మార్చి 15:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పరిధిలోని 7, 8 వార్డుల్లో రూ.18 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 7, 8 వార్డుల్లో రూ.12 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం నిర్వహించారు. అలాగే 8వ వార్డులో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం మరియు స్మశానం అభివృద్ధి పనులను కూడా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మధుర వాడ జోన్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత ఏడాది కాలంలోనే మధురవాడ జోన్ పరిధిలో సుమారు రూ.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే 5, 7, 8 వార్డుల్లో రెండు రోజుల వ్యవధిలోనే రూ.38 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో మధురవాడ జోన్‌కు సంబంధించి మరిన్ని అభివృద్ధి పనులకు రూ.10 కోట్ల నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మతో పాటు కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, చెట్టుపల్లి సన్యాసిరావు, పిల్లా వెంకట్రావు, కె. అచ్యుతరావు, గరే గుర్నాథ్, మన్యాల సోంబా బు, కంటుభుక్త రామానాయుడు, శాఖారి శ్రీనివాస్, నాగోతి సత్యనారాయణ, వాండ్రాసి అప్పలరాజు, మామిడి దుర్గారావు, లొడగల జానకిరామ్, పోతిన ప్రసాద్, నాగోతి సూర్య ప్రకాశ్, ఈగల రవికుమార్, పోలిశెట్టి నాగేశ్వర రావు, చెట్టుపల్లి గోపీ, అక్కరబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటి వ్యాధి నిరోధక టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

పశు వైద్యాధికారి డాక్టర్. సౌజన్య దేవి.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 15.** నేటి నుంచి (సోమవారం) గిరిజన గ్రామాల్లో గాలి కుంటి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం చేపడుతున్నట్లు లోతు గడ్డ పశు వైద్యాధికారి డాక్టర్ .మత్స్యరాస సౌజన్య దేవి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గాలుకుంటూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 14 వరకు పశువులకు గాలి కుంటి వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందన్నారు. పశువుల గిట్టల మధ్య నోటి లోపల పుల్లు రావడానికి గాలికుంటు వ్యాధి అని అంటారని అటువంటి లక్షణాలు కలిగిన పశువులను గుర్తించి రైతులు తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## విశాఖలో 17, 18 తేదీల్లో ఏపీ ఎస్సీ కమిషన్

**సభ్యుడు రావడ సీతారాం పర్యటన**

**ఫిర్యాదుల స్వీకరణ, అధికారులతో సమీక్ష**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 15 :**షెడ్యూల్డ్ కులాల ప్రజలకు సంబంధించిన సమ స్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు రావడ సీతారాం ఈ నెల 17, 18 తేదీల్లో విశాఖపట్నం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. షెడ్యూల్డ్ కులాల ప్రజలకు సంబం ధించిన పౌర సౌకర్యాలు, సంక్షేమ చర్యలు, ఆరోగ్య సేవలు, మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై వివిధ ప్రాంతాల్లో కమిషన్ దృష్టికి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ పర్యటన చేపడుతు న్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ సూచనల మేరకు కమిషన్ సభ్యుడు రావడ సీతారాంను ప్రత్యేకంగా నియమించారు.

17 మార్చి కార్యక్రమాలు

మార్చి 17న ఉదయం 10 గంటలకు విశాఖప ట్నంలోని సర్క్యూట్ అతిథి గృహానికి చేరుకుని, ఉదయం 10.30 గంటల నుంచి ఎస్సీ ప్రజలు మరియు సంఘాల నుంచి ఫిర్యాదులను స్వీకరి స్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సా యంత్రం 5 గంటల వరకు వివిధ శాఖల అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించను న్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి, విశాఖపట్నం రెవె న్యూ విభాగాధికారి, భీమునిపట్నం రెవెన్యూ విభాగాధికారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, జిల్లా సామాజిక సంక్షేమ మరియు సాధికారత అధికారి పాల్గొంటారు. అలాగే విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ సంస్థ, నీటిపారుదల శాఖ, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ, ప్రజా రోగ్య ఇంజినీరింగ్ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య మౌలిక వసతుల అభివృద్ధి సంస్థకు చెందిన ఇంజినీరింగ్ అధికారులు కూడా సమావేశంలో పాల్గొని సమస్యలపై చర్చించనున్నారు.

18 మార్చి కార్యక్రమాలు


మార్చి 18న ఉదయం 10.30 గంటలకు భీము నిపట్నం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శి స్తారు. అనంతరం నిడిగట్టు, కొత్తవలస గ్రామా ల్లోని ఎస్సీ కాలనీలను సందర్శించి, అక్కడి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను తెలుసుకుంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వ హించి సమస్యల పరిష్కారంపై చర్చిస్తారు. సా యంత్రం 5 గంటలకు సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సందర్శించిన తర్వాత, సాయంత్రం 5.30 గంటలకు భీమునిపట్నం నుంచి బయలు దేరుతారు.

ఈ పర్యటన సందర్భంగా ఎస్సీ సమాజానికి చెందిన ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా కమిషన్ సభ్యుడికి తెలియజేయాలని అధికారులు సూచించారు.

## పది విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం

- హాల్ టికెట్ ఆధారంగా పది పరీక్షల విద్యార్థులకు ఈనెల 16 నుండి ఏప్రిల్ 1 వరకు ఉచిత ప్రయాణనికి అనుమతి
- రీజనల్ మేనేజర్ బి అప్పలనాయుడు వెల్లడి





**విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 15:** నేటి నుండి నుండి ఏప్రిల్ ఒకటో తారీకు వరకు జరుగుతున్న పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వారి యొక్క హాల్ టికెట్ ను ఆధారంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సులలో ఉచితంగా అనుమతించబడునని ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందికి ఆదేశించిన ఏపీఎస్ఆర్టీసీ రీజన్ మేనేజర్ బి.అప్పలనాయుడు తెలియజేసారు. ఉచిత ప్రయాణం విద్యార్థుల హాల్ టికెట్ తో ఎగ్జామినేషన్ సెంటర్ వరకు అనువదించబడనని, అదేవిధంగా ఏపీఎస్ఆర్టీసీ అధికారులు సూపర్వైజర్లు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు మరియు మధ్యాహ్నము ఒంటిగంట నుండి రెండు గంటల వరకు ముఖ్య కూడళ్లలో ఉండి పర్యవేక్షిస్తారని,ఆర్టీసీ డ్రైవర్లకు కండక్టర్లకు ఎప్పటికప్పుడు ఏపీఎస్ఆర్టీసీ డిపోలలో మరియు జోనల్ శిక్షణ కేంద్రాలలో శిక్షణ ఇస్తున్నామని ప్రయాణికులకు మరింత చెరువలో ఉండాలన్నారు. ఈ ట్రైనింగ్ క్లాసులలో డిప్యూటీ సీఎం కె.పద్మావతి డిపో మేనేజర్ ఉమా మహేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్లు డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్స్ పాల్గొన్నారు.

## బీటీ రహదారి పనుల పరిశీలన.మండల కన్వీనర్.



**గుమ్మలక్ష్మీపురం మార్చి 15 పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ పంచాయతీ ఓడ్రుబంగి గ్రామంలో జరుగుతున్న బీటీ రహదారి పనులను టీడీపీ మండల కన్వీనర్ నరేష్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ సీహెచ్ భద్ర నుంచి ఓడ్రుబంగికు రోడ్డు నిర్మాణంలో భాగంగా గ్రౌండ్ వర్క్ జరుగుతుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డోలి మోతలతో గిరిశిఖర ప్రజలకు ఇబ్బంది పడేవారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత డోలి రహిత గ్రామాలను గుర్తించి దానిని పూర్తి స్థాయిలో పూర్తిచేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. గిరిశిఖర గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com